క్లుప్తంగా

ఆయిల్ పామ్ సాగుపై అవగాహన

అర్వపల్లి : ఆయిల్ పామ్ పంటల సాగుపై శనివారం తిమ్మాపురంలో పతాంజలి ఆయిల్ పామ్ కంపెనీ ఫీల్డ్ అధికారి రంగు ముత్యం రాజు కరపత్రాలు పంచుతూ రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆయిల్ పామ్ సాగుచేస్తే తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం పొందవచ్చని చెప్పారు. నీటి వసతి ఉన్న రైతులు ఒక ఎకరం వరి సాగుచేసుకునే నీటితో రెండున్నర ఎకరాల వరకు బిందు సేద్యంతో ఆయిల్ పామ్ సాగుచేసుకోవచ్చని తెలిపారు.

చలివేంద్రం ఏర్పాటు


రైతులకు చల్లని నీటిని అందిస్తున్న మన గ్రోమోర్ నిర్వాహకులు

అర్వపల్లి : దశాబ్ది ఉత్సవాల సందర్భంగా శనివారం రామన్నగూడెం రైతువేదికకు వచ్చే రైతుల కోసం వేదిక ఎదుట మన గ్రోమోర్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని మనగ్రోమోర్ మేనేజర్ ఆకారపు కృష్ణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది అంగోతు బాబు, ఉగ్గం లింగరాజు, ఎం.నాగరాజు, రైతులు పాల్గొన్నారు.

ప్రజా ధనం దుర్వినియోగం చేస్తున్న కేసీఆర్


మాట్లాడుతున్న ముక్కాల అవిలమల్లు

మద్దిరాల : దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజల సొమ్మును సీఎం కేసీఆర్ దుర్వినియోగం చేస్తున్నారని కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓ వైపు రైతులు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నెలల తరబడి కాంటాలు కాక, వర్షాలకు తడిసి, ధాన్యం అమ్మిన డబ్బులు ఖాతాల్లో జమకాక అవస్థలు పడుతుంటే బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజాధనంతో ఎన్నికల ప్రచారం చేసుకుంటుందని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు పాక అమృతమల్లు, మండల యూత్ అధ్యక్షుడు మామునూరి ఉపేందర్, రేసు లింగయ్య, కసనబోయిన లింగయ్య, బానోతు చెన్ను నాయక్, లింగయ్య, కూజ ఎల్లేష్, సాయి, మల్లయ్య, రవి, పాపయ్య, అనిల్, మహేందర్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

తుంగతుర్తి : మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన బీజేపీ నాయకుడు మల్లేపాక వీరన్న తండ్రి పుల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ సందర్భంగా గురువారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్య శనివారం మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ.5000 ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేపాక సాయిబాబా, మండల అధ్యక్షుడు గాజుల మహేందర్, సోమయ్య, మధు, బండి అంతయ్య తదితరులు పాల్గొన్నారు.

పంచలోహ విగ్రహం బహూకరణ


ఆంజనేయస్వామి పంచలోహ విగ్రహానికి పూజలు చేస్తున్న భక్తులు

తుంగతుర్తి : మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి స్వామి ఆలయానికి బుక్క లక్ష్మయ్య–భాగ్యలక్ష్మి దంపతులు రూ.50,000 విలువ గల ఆంజనేయస్వామి పంచలోహ విగ్రహాన్ని శనివారం బహూకరించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు కాటూరి రామాచార్యులు, శేషశర్మ, ఆలయ ఈఓ వై. శ్రీనివాస్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, ఆలయ చైర్మన్ ముత్యాల వెంకన్న, పాలవరపు సంతోష్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

నడిగూడెం : విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జి.రజిని అన్నారు. శనివారం రత్నవరంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. మండలంలో మొత్తం 34 అంగన్‌వాడీ కేంద్రాలున్నాయని తెలిపారు. వల్లాపురం, రత్నవరంలలోని కేంద్రాల్లో అంగన్‌వాడీ కార్యకర్తల పోస్టులు రెండు ఖాళీగా ఉన్నాయని, తెల్లబెల్లి, నడిగూడెం కేంద్రాల్లో రెండు ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నట్లు పేర్కొన్నారు.

రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం


తిరుమలగిరిలో రైతు దినోత్సవం సందర్భంగా ట్రాక్టర్ నడుపుతూ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే కిశోర్‌కుమార్


నూతనకల్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



చివ్వెంల: జి.తిరుమలగిరిలో ర్యాలీలో పాల్గొన్న అధికారులు, రైతులు

తిరుమలగిరి : రైతుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని ఎస్‌ఎస్‌ఆర్ ఫంక్షన్ హాల్ నుంచి తొండ గ్రామంలోని రైతు వేదిక వరకు 500 ట్రాక్టర్లచే ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిశోర్ ట్రాక్టర్ నడిపారు. అనంతరం రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు బంధు పథకం కింద ప్రతి సంవత్సరం రూ.15 వేల కోట్లు రైతులకు అందిస్తుందని అన్నారు. ఒక ఎకరాకు రూ.10 వేల ఆర్థిక సాయం అందిస్తుందని తెలిపారు. భూ సమస్యల పరిష్కారం కోసం ధరణి పోర్టల్‌ను తీసుకొచ్చిందని అన్నారు. ప్రమాదవశాత్తు రైతులు చనిపోతే రైతు బీమా కింద ఆ కుటుంబానికి రూ.5 లక్షలు అందజేసి ఆదుకుంటుందని తెలిపారు. ఈ సమావేశంలో జెడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపికాయుగేందర్‌రావు, అడిషనల్ కలెక్టర్ హేమంత్ కేశవ్‌పాటిల్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రజాక్, డీఆర్‌డీఏ పీడీ కిరణ్‌కుమార్, మార్కెట్ చైర్‌పర్సన్ కొమ్మినేని ప్రవంతిసతీష్, ఎంపీపీ నెమురుగొమ్ముల స్నేహలత, జెడ్పీటీసీ దూపటి అంజలి, పీఏసీఎస్ చైర్మన్ పాలెపు చంద్రశేఖర్, రఘునందన్‌రెడ్డి, సరిత, సతీష్ పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే లక్ష్యం

భానుపురి : రైతు సంక్షేమమే మార్కెటింగ్ లక్ష్యమని ఉన్నత శ్రేణి కార్యదర్శి ఫసియుద్దీన్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల నిర్వహణలో భాగంగా కొత్త మార్కెట్ యార్డ్‌లో శనివారం రైతు దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ–నామ్ ద్వారా అద్భుతమైన ఫలితాలు సాధించుకున్నామని అన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు లోబడి రోజువారి రేటు ప్రకారం రైతులకు నష్టం రాకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం రైతులను ఘనంగా సన్మానించి రైతులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక 17వ వార్డు కౌన్సిలర్ భరత్, కమిషన్ అసోసియేషన్ అధ్యక్షుడు టి.వి. సాగర్, కార్యదర్శి స్వర్ణసింగ్, ట్రేడర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పర్వతాలు, గోపాలరావు, రైస్ మిల్స్ అధ్యక్షుడు బి. సీతయ్య, దాల్ మిల్స్ కార్యదర్శి వెంకన్న, రైతుబజార్ ఎస్టేట్ అధికారి అరునిమా పాల్గొన్నారు.

ఆత్మకూర్ (ఎస్) : రైతుల సంక్షేమమే సీఎం కేసీఆర్ ధ్యేయమని జెడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకట నారాయణగౌడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం ఆత్మకూరు మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద నిర్వహించిన రైతు దినోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా రైతు వేదిక వద్ద ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లతో ప్రదర్శన నిర్వహించారు. అదే విధంగా మండలంలోని ఏపూరు, తుమ్మలపెన్‌పహాడ్, పాతర్లపహాడ్ గ్రామాల్లో రైతు దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ మర్ల స్వర్ణలత చంద్రారెడ్డి, పీఏసీఎస్ చెర్మన్ కొణతం సత్యనారాయణరెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ ముద్దం క్రిష్ణారెడ్డి, తహసీల్దార్ పుష్ప, ఎంపీడీఓ మల్సూర్, ఏఓ దివ్య, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఏఈఓలు, రైతు సమన్వయ సభ్యులు పాల్గొన్నారు.

అర్వపల్లి : రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్య యాదవ్, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రైతు దినోత్సవం సందర్భంగా శనివారం జాజిరెడ్డిగూడెం, తిమ్మాపురం రైతువేదికల ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో ట్రాక్టర్లు, ఎద్దులబండ్లతో ర్యాలీలు నిర్వహించారు. అనంతరం రైతు వేదికల్లో రైతు సదస్సులను నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు వేల మంది రైతులతో సామూహిక భోజనాలు ఏర్పాటు చేశారు. ఆయా కార్యక్రమాల్లో వైస్‌ఎంపీపీ మారిపెద్ది భవానిశ్రీనివాస్‌గౌడ్, మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, మండల కోఆర్డినేటర్ పి.ఎర్రనర్సయ్య, పీఏసీఎస్ చైర్మన్లు కుంట్ల సురేందర్‌రెడ్డి, ఎం.మంగమ్మ, కబడ్డీ అసోసియేషన్ జిల్లా చైర్మన్ మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్, తహసీల్దార్ యాదగిరిరెడ్డి, ఏఓ శశిధర్‌రెడ్డి, ఏఈఓలు సత్యం, శోభారాణి, సర్పంచ్‌లు పీరమ్మ, బైరబోయిన సునీత, సురేష్, మార్కెట్ డైరెక్టర్లు అనిరెడ్డి శేఖర్‌రెడ్డి, నరేష్, వెంకన్న, ఎంపీఓ ఉపేందర్‌రావు, ఏపీఎం మల్లేష్, ఏపీఓ ఉపేందర్, సీనియర్ అసిస్టెంట్ జలంధర్ రావు, రైతులు, అధికారులు పాల్గొన్నారు.

చివ్వెంల : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వట్టిఖమ్మంపహాడ్, గాయంవారిగూడెం, జి.తిరుమలగిరి గ్రామాల్లో శనివారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రైతు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రభుత్వం రైతులకు కల్పిస్తున్న రాయితీలు, పథకాలపై అవగాహన కల్పించారు. మహిళలు కోలాట ప్రదర్శన చేసి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రంగారావు, ఎంపీడీఓ ఎల్. లక్ష్మి, మాజీ ఎంపీపీ రౌతు నర్సింహారావు, సర్పంచ్‌లు జూలకంటి సుధాకర్ రెడ్డి, కంచర్ల అరుణ గోవింద రెడ్డి, కలకొండ కరుణ తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. శనివారం రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో మద్దిరాల క్లస్టర్, వైస్‌ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి ఆధ్వర్యంలో ముకుందాపురం రైతు వేదిక, ఆకుల ఉప్పలయ్య సమక్షంలో గోరెంట్ల క్లస్టర్ రైతు వేదిక పరిధిలో రైతు దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కేంద్రం నుంచి ఎడ్ల బండ్లతో, ట్రాక్టర్లతో ర్యాలీగా రైతు వేదికల వద్దకు రైతులతో కలిసి చేరుకున్నారు. రైతులకు సహపంక్తి భోజనాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ యాకూబ్, మండల వ్యవసాయ అధికారి వికాస్ పాటిల్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోడి శ్రీనివాస్, గుడ్ల వెంకన్న, తీగల వెంకన్నగౌడ్, సర్పంచ్ ఇంతియాజ్‌ఖాతూన్ రజాక్, అక్కిరెడ్డి జ్యోతి ఉపేందర్‌రెడ్డి, వల్లపు యాకయ్య, మట్టిపెల్లి లింగయ్య, తహసీల్దార్ అమీన్‌సింగ్, ఎంపీడీఓ సరోజ, వడ్డాణం మధుసూదన్, కోరిపెల్లి మధుసూదన్, సూరినేని నర్సింహారావు, దామెర్ల వెంకన్న, ఎంపీటీసీ శిరంశెట్టి వెంకన్న, పులుగుజ్జ యాకయ్య, రవీందర్‌రావు, ఏఈఓ అనూష, రాకేష్, శ్రీలత పాల్గొన్నారు.


ఆత్మకూరులో రైతు సదస్సులో మాట్లాడుతున్న గోపగాని వెంకటనారాయణగౌడ్


మద్దిరాల నుంచి ఎడ్ల బండ్లతో రైతు వేదికకు ర్యాలీగా వెళ్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

నాగారం : రైతుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని ఎంపీపీ కూరం మణివెంకన్న అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం మండల కేంద్రంలోని రైతువేదికలో నిర్వహించిన రైతు దినోత్సవంలో పాల్గొని మాట్లాడారు. అలాగే వర్ధమానుకోట, ఫణిగిరి గ్రామాల్లోని రైతువేదిక క్లస్టర్లలో రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎడ్లబండ్లు, ట్రాక్టర్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు గుంటకండ్ల రామచంద్రారెడ్డి, వైస్‌ఎంపీపీ గుంటకండ్ల మణిమాల, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ గుండగాని అంబయ్యగౌడ్, సర్పంచ్‌లు చిప్పలపల్లి స్వప్న, గట్టు నర్సింహారావు, బోయిని శోభాలింగమల్లు, ఎంపీటీసీలు ఈరేటి స్వప్నఅంజయ్య, వడ్డే పరశురాములు, జంపాల శోభరాజు, డీఎల్‌పీఓ సాంబిరెడ్డి, తహసీల్దార్ హరిశ్చంద్రప్రసాద్, డీఎల్‌పీఓ సాంబిరెడ్డి, తహసీల్దార్ హరిశ్చంద్రప్రసాద్, పీఆర్‌డీఈఈ కొండయ్య, ఇరిగేషన్ డీఈఈ పిచ్చియ్య, ఏఓ గణేష్, ఏఈఓలు సాయిరాజ్, రమ్యతేజ, వసిమా, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, ఎర్ర యాదగిరి, చిప్పలపల్లి సోమయ్య పాల్గొన్నారు.

తుంగతుర్తి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తోందని ఎంపీపీ గుండగాని కవితరాములుగౌడ్ అన్నారు. శనివారం కొత్తగూడెం గ్రామంలోని క్లస్టర్‌లో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన రైతు దినోత్సవంలో పాల్గొని మాట్లాడారు. ఎడ్లబండ్లు, ట్రాక్టర్లతో రైతులు భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, వైస్‌ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం, సర్పంచ్ నకిరేకంటి విజయ్, తహసీల్దార్ రాంప్రసాద్, ఎంపీడీఓ భీంసింగ్, ఏడీఏ జగ్గునాయక్, ఏఓ బాలకృష్ణ, బీఆర్‌ఎస్ నాయకులు తాటికొండ సీతయ్య, నల్లు రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

నూతనకల్ : రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ భూరెడ్డి కళావతిసంజీవరెడ్డి, జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి అన్నారు. శనివారం నూతనకల్, తాళ్లసింగారం, దిర్శనపల్లి, మిర్యాల గ్రామాల్లోని రైతు వేదికల్లో నిర్వహించిన రైతు దినోత్సవంలో మాట్లాడారు. ఈ సందర్భంగా పలువురు రైతులను పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. వేడుకల్లో పాల్గొన్న రైతులకు ప్రభుత్వం ఉచిత భోజనం ఏర్పాటు చేసినప్పటికీ చాలామంది రైతులకు భోజనం సరిపోక వెళ్లిపోయారు. భోజన ఏర్పాట్ల కోసం ప్రభుత్వం నిధులు సమకూర్చినప్పటికీ అధికారులు విఫలం చెందారని పలువురు రైతులు అసహనం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు తీగల కరుణశ్రీగిరిధర్‌రెడ్డి, కొంపెల్లి రాంరెడ్డి, చూడి లింగారెడ్డి, కనకటి సునీత, పన్నాల రమామల్లారెడ్డి, లావుడ్యా సావిత్రి, గాడ్దుల రజితలింగరాజు, తండు రేణుక శ్రీనివాస్, మండల ప్రత్యేక అధికారి సుధాకర్‌రెడ్డి, తహసీల్దార్ ఎండీ జమీరుద్దీన్, ఎంపీడీఓ ఇందిర, ఏఈఓలు తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : రైతుల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ నెమ్మాది భిక్షం అన్నారు. శనివారం పెన్‌పహాడ్, అన్నారం, అనాజిపురం, చీదెళ్ల, దూపహాడ్ గ్రామాల్లోని రైతు వేదికల్లో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రైతు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రాంపతి, తహసీల్దార్ శేషగిరిరావు, ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి బి. కృష్ణసందీప్, డిప్యూటీ తహసీల్దార్ పద్మ, ఐబీ ఏఈ లింగయ్య, ఇంద్రసేనారావు, నాగార్జున పాల్గొన్నారు.



అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం రైతువేదికలో మాట్లాడుతున్న ఎంపీపీ రేణుక


నాగారంలో మాట్లాడుతున్న ఎంపీపీ మణి


తుంగతుర్తి : కొత్తగూడెంలో మాట్లాడుతున్న ఎంపీపీ గుండగాని కవిత



పెన్‌పహాడ్ : మాట్లాడుతున్న ఎంపీపీ భిక్షం

పాలకుల నిర్లక్ష్యంతోనే ఒడిశాలో దుర్ఘటన

దురాజ్‌పల్లి : కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి వల్లే ఒడిశాలో మూడు రైళ్లు ఢీకొని వందలాది మంది మరణానికి కారణమైందని, రైల్వేలో ఉద్యోగుల సంఖ్య తక్కువగా ఉండటమే ప్రధాన కారణమని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంత టెక్నాలజీ ఉన్నా సిగ్నల్ వ్యవస్థ సరిగా పనిచేయకపోవడం రైల్వేశాఖ నిర్లక్ష్యానికి కారణమని తెలిపారు. దుర్ఘటనకు కారణమైన బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చనిపోయిన కుటుంబాలకు రూ. 20 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కోరారు.

రైల్వే శాఖ నిర్లక్ష్యం వల్లే ప్రమాదం

రైల్వే శాఖ నిర్లక్ష్యం కారణంగానే ఒడిశాలో ఘోర రైలు ప్రమాదం జరిగిందని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రమాదంపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. గాయపడినవారికి మెరుగైన వైద్య సదుపాయం అందించాలని డిమాండ్ చేశారు. ప్రమాదంలో మరణించిన వారికి సంతాపం తెలిపారు.

బ్రిజ్ భూషణ్‌ను అరెస్టు చేయాలి

దురాజ్‌పల్లి : రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన లోక్‌సభ సభ్యుడు బ్రిజ్ భూషణ్‌ను వెంటనే అరెస్టు చేయాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర సహాయ కార్యదర్శి గంట నాగయ్య డిమాండ్ చేశారు. మోదీ ప్రభుత్వ విధానాలకు నిరసనగా ఐఎఫ్‌టీయూ జాతీయ కమిటీ పిలుపు మేరకు శనివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో మాట్లాడారు. అంతర్జాతీయ స్థాయిలో భారతదేశానికి వన్నె తెచ్చిన మహిళా క్రీడాకారులను లైంగికంగా వేధిస్తున్న ఎంపీ బ్రిజ్ భూషణ్ సింగ్‌ను తక్షణమే అరెస్టు చేయాలన్నారు. 2016 నుంచి క్రీడాకారులు కొట్లాడుతున్నా ప్రభుత్వం బ్రిజ్ భూషణ్ సింగ్‌ను అరెస్ట్ చేయకపోవడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కునుకుంట్ల సైదులు, నాయకులు సామ నర్సిరెడ్డి, రమేష్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో పలువురి చేరిక


బీజేపీలో చేరిన వారితో నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్య

తిరుమలగిరి : తిరుమలగిరి మున్సిపాలిటీ అధ్యక్షుడు, 2వ వార్డు కౌన్సిలర్ సీహెచ్.హన్మంతు ఆధ్వర్యంలో 50 మంది కార్యకర్తలు శనివారం బీజేపీ తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్య సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా రామచంద్రయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బంగారాజు, అడ్డగూడూరు మండల అధ్యక్షుడు కడెం సోమన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు మూల వెంకట్‌రెడ్డి, వై.దీన్‌దయాళ్, ఎం.యాదగిరి, వెంకన్న, సోమన్న, ఎల్లయ్య, సోమిరెడ్డి, శ్రీరాములు, విష్ణు పాల్గొన్నారు.

ఆలయానికి విరాళం

కోదాడరూరల్ : ఎర్రవరంలో కంఠమహేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి బీఆర్‌ఎస్ మండల మాజీ అధ్యక్షుడు భాషబోయిన భాస్కర్‌రావు, కుమారుడు అనిల్‌చందు శనివారం రూ. లక్ష వెయ్యి నూట పదహార్ల విరాళాన్ని అందజేశారు. కార్యక్రమంలో పెండెం శ్రీనివాసరావు, బెల్లంకొండ నాగయ్య, రావుల వెంకటేశ్వర్లు, సుల్తాన్ ముత్తయ్య, బూర శ్రీనివాసరావు, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, వెంకటి, వెంకట్రావ్, జయరాజు తదితరులు ఉన్నారు.

రేషన్ డీలర్ల సమ్మె పోస్టర్ల ఆవిష్కరణ


సమ్మె పోస్టర్లను ఆవిష్కరిస్తున్న రేషన్ డీలర్లు

నాగారం : రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 5 నుంచి చేపట్టే సమ్మెను జయప్రదం చేయాలని రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షురాలు పాశం సరస్వతి కోరారు. శనివారం మండల కేంద్రంలో రేషన్ డీలర్ల సమ్మె పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్ర రేషన్ డీలర్ల జాయింట్ యాక్షన్ కమిటీ(జేఏసీ) పిలుపు మేరకు ఈ నెల 5 నుంచి మండలంలోని 16 రేషన్ షాపులలో ప్రజాపంపిణీ వ్యవస్థను నిలిపివేస్తున్నట్లు తెలిపారు. రేషన్ దుకాణాల ద్వారా ప్రతినెలా ప్రజలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తూ సేవలందిస్తున్నామన్నారు. రేషన్ డీలర్లకు కనీస గౌరవ వేతనం రూ.30వేలు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు తడకమల్ల నాగమల్లయ్య, గద్దల ఉప్పలయ్య, గుండగాని వినిత, ఎర్ర పుష్పాంజలి, బొడ్డు యాకలక్ష్మి, బయ్య రజిత, దేవకమ్మ, లింగయ్య, మట్టమ్మ, నరేష్, సూరయ్య, శైలజ, లింగారెడ్డి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల్లో వసతులు కల్పించాలి

నాగారం : ఉపాధి హామీ పనుల్లో కూలీలకు మౌలిక వసతులు కల్పించాలని సీపీఎం మండల కార్యదర్శి కడియం కుమార్ డిమాండ్ చేశారు. శనివారం మండల పరిధిలోని పసునూర్‌లో ఉపాధి కూలీల సమస్యలు తెలుసుకొని మాట్లాడారు. అధికారులు ఉపాధి కూలీలకు మౌలిక వసతులు కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. వేసవి ఎండలు తీవ్రంగా ఉండటంతో ఉపాధి పనులు చేసే చోట కూలీలకు మంచినీటి సౌకర్యం, టెంట్, మెడికల్ కిట్లు సమకూర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు గుడిపూడి వెంకటేశ్వర్లు, రాములమ్మ, ముత్తమ్మ, ఎల్లమ్మ, సైదమ్మ, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.


పసునూర్‌లో ఉపాధి పనులను పరిశీలిస్తున్న సీపీఎం నాయకుడు కడియం కుమార్

జగన్‌మోహన్‌రెడ్డి మృతి బాధాకరం


జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యేలు మల్లయ్యయాదవ్, సైదిరెడ్డి తదితరులు

కోదాడ : చిన్న వయస్సులోనే అందరి మన్ననలు పొందిన విప్పకుంట్ల జగన్‌మోహన్‌రెడ్డి అకాల మరణం తీవ్ర బాధాకరమని కోదాడ, హుజూర్‌నగర్ ఎమ్మెల్యేలు బొల్లం మల్లయ్యయాదవ్, సైదిరెడ్డి అన్నారు. శనివారం కోదాడలో జరిగిన జగన్‌మోహన్‌రెడ్డి సంతాప కార్యక్రమంలో వారు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదేవిధంగా కోదాడ మాజీ ఎమ్మెల్యేలు నలమాద పద్మావతి, వేనేపల్లి చందర్‌రావులు జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించి ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వ్యాపారవేత్తగా రాణిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డి అకాల మరణం తీవ్రంగా బాధించిందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి మృతితో మంచి మిత్రున్ని కోల్పోయానని బీఆర్‌ఎస్ పార్టీ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జ్ కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి అన్నారు. నివాళులర్పించిన వారిలో బీఆర్‌ఎస్ పార్టీ కోదాడ పట్టణ ఉపాధ్యక్షుడు గడ్డం సూర్యారెడ్డి, ఎంపీపీ చింతా కవిత, చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, చెక్కెర చిన్నపరెడ్డి, డాక్టర్ సుబ్బారావు, వెంకటరెడ్డి, భాస్కర్, చంద్రారెడ్డి, వీరారెడ్డి, సినర్జీ గ్రూప్ ఆఫ్ కంపెనీ ప్రతినిధులు, ఉద్యోగులు తదితరులు ఉన్నారు.

కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు


ఆత్మకూర్(ఎస్) : బడిబాటలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు


అర్వపల్లి : తిమ్మాపురంలో..


నాగారంలో..

ఆత్మకూర్ (ఎస్) : ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా ప్రభుత్వం అభివృద్ధి చేస్తోందని ఎంపీపీ మర్ల స్వర్ణలత చంద్రారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమం ర్యాలీలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ నెల 12న పాఠశాలలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థుల చేరికపై విద్యాశాఖ దృష్టి పెట్టిందన్నారు. ఈ మేరకు ఈ నెల 3 నుంచి 17వ తేదీ వరకు బడిబాట నిర్వహిస్తోందన్నారు. చదువుకు దూరమైన పిల్లలను పాఠశాలల్లో చేర్పించడంతో పాటు విద్యార్థుల సంఖ్య పెంచే దిశగా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ధారసింగ్, ప్రధానోపాధ్యాయులు శంకర్‌నాయక్, నాగభూషణం, ఎస్‌ఎంసీ చైర్మన్ పొన్నం శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : బడి ఈడు పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలని ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్ కోరారు. శనివారం తిమ్మాపురం జెడ్పీహెచ్‌ఎస్, పీఎస్‌ల ఆధ్వర్యంలో జరిగిన బడిబాట ర్యాలీలో పాల్గొని మాట్లాడారు. అలాగే తుంగగూడెంలో జరిగిన బడిబాట ర్యాలీకి ఎంఈఓ బాలునాయక్ హాజరయ్యారు. వివిధ గ్రామాల్లో బడిబాట ర్యాలీలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో హెచ్‌ఎంలు సీహెచ్.రవీందర్, రవీందర్‌రెడ్డి, సర్పంచ్ పాలెల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నాగారం : ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని వైస్‌ఎంపీపీ గుంటకండ్ల మణిమాల అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక, జెడ్పీహెచ్‌ఎస్‌ల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలతో కూడిన గుణాత్మక విద్య అందుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మనఊరు–మనబడి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలను అన్ని సౌకర్యాలతో తీర్చిదిద్దుతుందన్నారు. ప్రతి పాఠశాలలో లైబ్రరీ, డిజిటల్ వసతులు, అదనపు తరగతి గదులు సమకూర్చుతుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బి.బాలునాయక్, ప్రధానోపాధ్యాయులు పి.వెంకన్న, వి.మల్లయ్య, ఎస్‌ఎంసీ చైర్మన్ చిప్పలపల్లి మల్లేష్, ఉపాధ్యాయులు వెంకటమల్లు, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు అన్ని సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్య అందుతుందని ప్రధానోపాధ్యాయుడు రమావత్ రమేష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో బడిబాట కార్యక్రమం ర్యాలీ నిర్వహించి విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.

చివ్వెంల : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో శనివారం ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ర్యాలీలు నిర్వహిస్తూ తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పాఠశాలల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఎంఈఓ బోయిని లింగయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల, జెడ్పీహెచ్‌ఎస్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన బడి బాట కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు మెరుగైన విద్య అందుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అన్నిరకాల సౌకర్యాలు, మౌలిక వసతులను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కొండగడ్డుల యాకయ్య, వెలుగు రమేష్ పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ నెమ్మాది భిక్షం అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బడిబాట కార్యక్రమం ర్యాలీలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు ఉన్నాయని అన్నారు. విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఆయన కోరారు. మండల పరిధిలోని లింగాల ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో బడిబాట ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నకిరేకంటి రవి, ప్రధానోపాధ్యాయులు వెంకన్న, వీరేందర్, సీహెచ్ రాములు, సుశీల పాల్గొన్నారు.


పెన్‌పహాడ్‌లో..


మద్దిరాలలో..


తుంగతుర్తిలో..


చివ్వెంల : వట్టిఖమ్మంపహాడ్‌లో..